# శ్రీశైలం పాలక మండలి గడువు ముగిసిన అధ్యయనం...!

**(మొదటి పేజీ తరువాయి ) :**

అడియే,విడియే లిక్ అవ్వడంతో పాలక మండలి పనితీరు ఎమిటన్నది మీడియా కళ్లకు కట్టినట్లు చూపించింది.ఈ క్రమంలోనే సభ్యురాలు వ్యవహరించిన తీరుపై ప్రభుత్వం తక్షణమే చర్యలకు ఉపక్రమించి సస్పేండు వేటు కూడా వేయడం జరిగింది.ఇది పాలక మండలికి చెంపపెట్టులాంటిదే కదా.అదే విధంగా దేవస్థానం అయా విభాగాల్లో అవినీతి జరిగిపోతుంది అని హడవుడి చేసి దేవస్థానం అయా విభాగాల వారిగా పాలక మండలి సభ్యులు కమిటిలుగా కూడా ఏర్పడిన సంఘటనలు కూడా ఉన్నాయి.తనిఖీలు చేసేరే కాని అనుకున్న స్థాయిలో పనిచేయడంలో విఫలం అయ్యారు.అప్పటి క్షేత్ర పాలనాధికారిపైన కయ్యానికి దిగారు.ఇది కాస్తా రగులుకోని పాలనాధికారికి,పాలక మండలికి వివాదాల మొదలైయి రచ్చకెక్కిన సంఘటనలు కూడా లేకపోలేదు.అది కాస్తా చిలికి చిలికి గాలివానల మారడంతో ఐనను హాస్తినాకు పోయి రావాల్సి ఒదేనన్న సామేతల ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకోనిపోయి ఒకనోక దశలో క్షేత్రపాల నాధికారిపైన పిర్యాదు చేసిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి.ఈ నేపధ్యాంలోనే ప్రభుత్వ పెద్దల జోక్యంతో కయ్యం సద్దుమనిగినట్లు అప్పట్లో ప్రచారం సాగింది.ఈ కయ్యంలోనే పాలక మండలిలోని రెండు గ్రూపులుగా విడిపోయి దేవస్థానంలో అవినీతి అన్న మాటే లేదని చైర్మన్ వ్యాక్యలను ఖండించడం జరుగుతుందని కొందరు సభ్యులు పత్రిక సమావేశం నిర్వహించి సైతం వెల్లడిపరిచారు.పాలక మండలి చైర్మన్ ఒక గ్రూపుగా,సభ్యులు కొందరు మరో గ్రూపుగా చీలిపోయి అవినీతి జరుగుతుందని ఒకరు, అవినీతికి తావే లేదని మరోకరు దుమ్మేత్తిపో సుకున్న సంఘటనలు కూడ లేకపోలేదు.అవినీతి అంతు చూస్తామన్నా పాలక మండలి చివరకు చేసేది ఏమిలేక మిన్నకుండిపోయింది. ఈక్రమంలోనే తదుపరి దేవస్థానంకు సంబందించిన కోన్ని టేండర్లు తమ వారికే చెందాలన్నా దీమాతో దేవస్థానం అదికారులపై ఒత్తిడి తెచ్చి పావులు కదిపినట్లు కూడా ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.పాలక మండలి సమావేశంకు వస్తే తమకు రుచికరమైన వంటకాలు చేయాలని...?తమ వ్యక్తిగత స్వలాబాల కోసం తాము చెప్పిన వారికి ప్రత్యేక దర్శనాలు జరగాలని...?తమకు,తాము చెప్పిన వారికి వసతి గధులు కేటాయించాలని...?తమకు అనుకున్నంత ప్రసాదాలు ఇవ్వాలని...?తమకు అనుకున్నని స్వామివారి శేషవస్త్రాలు ఇవ్వాలని...?తాము చెప్పిన వారికి ఉద్యోగ నియమాకాలు జరపాలని...?తమ వారికే టేండర్లు దక్కలని...? వీటిల్లో తమకు పెద్ద పీఠ వేయాలని పలుమార్లు జరిగిన సమావేశాల్లో రసబసగా ముగిసిన సంఘటనలు కూడా లేకపోలేదు అంటున్నారు కొందరు ఉద్యోగులు.అదే విధంగా దేవస్థానం దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన గణేష్ సదనం వసతి సముదాయ ప్రారంభోత్స వంను కూడా వ్యతిరేకించి దుమ్మకొట్టిన సంఘటనలు కూడా చర్చానీయాంశంగా మారింది.ఈక్రమంలోనే దేవస్థానంలో గల కొన్ని ఉప అలయాలకు దాతల సహకారంతో బంగారు తాపాడాలు చెయిస్తామని పాలక మండలి సమావేశంలో తీర్మనం జరిపి దానిని కూడా మరిచిపోయారు.దేవస్థానం అబివృద్ధికి పాలక మండలి స్థాయిలో వీరికి ఇచ్చిన గడువు రెండు సంవత్సరాల కాలపరిమితిలో ప్రభుత్వం నుండి ఎన్ని అప్రూవల్స్ చెయించగలిగారు అన్నది ప్రశ్నర్ధకంగా ఉంది. అబివృద్ధికి దోహదపడాల్సిన పాలక మండలి ఎనాడు కూడా ఒక్కటంటే ఒక్క దాతతో కూడా క్షేత్రంకు విరాళాలు తెచ్చిన మాటేలేదని విమర్శలు వెల్లువేత్తుతున్నాయి.ఈ పాలక మండలి వల్ల దేవస్థానంకు వరిగింది ఏమిలేదన్న వాదనలు వినబడుచున్నాయి.గతంలో పనిచేసిన పాలక మండళ్లతో పోల్చిచూస్తే ఈ పాలక మండలి కాల యాపనతోనే పదవి గడువు ముగిసినట్లైయిందని చర్చానీయాంశంగా మారింది.

## నష్టపరిహారం చెల్లించలేదని పైపులైను పనులు అడ్డుకున్న దుకాణాల యజమానులు

**- కాంట్రాక్టర్‌పై పోలీసులకు ఫిర్యాదు**



**నందికొట్కూరు,మార్చి 21,ప్రభాతవార్త:** పట్టణంలోని కె.జి.రోడ్డు వెడుల్పు చేసేందుకు 2016లో దుకాణాల(భవనాల)యజమానులకు ఎలాంటి సమాచారం, నష్టపరిహారం ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు దుకాణాల భవనాలను కూల్చివేశారు. దీంతో యజమానులు కాంగ్రెస్ నాయకులు చెరుకు అశోకరత్నం ఆధ్వర్యంలో కోర్టును ఆశ్రయించారు. అది ఇంకా కోర్టులో ఉండగా గురువారం హాఠాత్తుగా పైపులైన్ వేస్తున్నామని కాంట్రాక్టర్ పనులు ప్రారంభించడంతో దుకాణాల యజమానులు పనులను అడ్డుకుకొని గుంతలలో నిలబడి నిరసన తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు చెరుకు అశోక్‌రత్నం ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశారు.ఈ సంధర్భంగా ఆశోకరత్నం మాట్లాడుతు కె.జి.రోడ్డులో ఇరువైపుల దాదాపు 240 షాపులను ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్ ప్రకారం నష్టపరిహారం ఇవ్వకుండా కూల్చివేశారని కోర్టు నుండి స్టే తెచ్చిన లెక్క చేయకుండా కూల్చివేసిన అప్పటి కమీసనర్ కె.యల్.ఎన్.రెడ్డి పై కేసు వేశామని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆగమేఘాలపై కాంకట్రాక్టర్ మహేంద్రరెడ్డి ధౌర్జన్యంగా మా స్థలాలలో జేసిబిలతో గుంతలు తీసి పైపులైన్ పనులు చేపట్టాడని దుకాణాల యజమానులతో కలిసి పనులను అడ్డుకున్నామని, వెంటనే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామని, అలాగే రోడ్డు వెడెల్పులో విధ్యుత్‌శాఖ అనుమతులు లేకుండానే విధ్యుత్ స్థంభాలు తొలగించారని వాటిని ఏమి చేశారో కూడ తెలియదని ఆయన తెలిపారు. అనంతరం పైపులైన్ గుంతలలో నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో దుకాణాల యజమానులు సురేష్‌గుప్త, నజీర్‌అహ్మద్, గంగాధరప్ప, గ్రంధి కృష్ణమూర్తి, భాష,విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానంకు వెండి వస్తువులు బహుకరణ



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి21,ప్రభాతవార్త :** శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లకు గురువారం నాడు కృష్ణాజిల్లా అవనిగడ్డ వాస్తవ్యులు వల్లభనేని రామరావు,కృష్ణకుమారి అనుదాతలు వెండి వస్తువవు లను విరాళంగా అందజేసారు.వీటిలో 740గ్రాముల బరువుగల వెండి బిందె-1,390గ్రాముల బరువుగల వెండి ప్రమిదలు-2,150గ్రాముల బరువుగల వెండి ప్లేటు-1,160 గ్రాముల బరువుగల వెండి అక్షిత గిన్నెలు-2,35 గ్రాముల బరువుగల అగరుబత్తి స్టాండ్-1 అందజేయడం జరిగింది.అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వాచన మండపంలో దాతలు ఈ వెండి వస్తువులను సహయ కార్యనిర్వహణాదికారి జి.స్వాములుకు అందజేసారు.ఈ సమర్పణ అనంతరం దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను,ప్రసాదాలను అందజేయడం జరిగింది.

## రానున్న ఎన్నికల్లో తెదేపా విజయం..తథ్యం..!

**- ఆలూరు తెదేపా సీనియర్ నాయకుడు,ప్రజాసేవకుడు ఎల్లార్తి మల్లికార్జున**



**ఆలూరు,మార్చి 21,ప్రభాతవార్త :** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో విజయఢంక మోగించి..చంద్రబాబు ముఖ్యమంత్రి అవడం తథ్యమని ఆలూరు తెదేపా సీనియర్ నాయకుడు,ప్రజాసేవకుడు ఎల్లార్తి బోయ మల్లికార్జున అన్నారు. గురువారం ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలోని మల్లికార్జున నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా చేసి రాష్ట్రాన్ని అధోగతి చేశారని ఎద్దేవ చేశారు. హంగూ ఆర్భాటాలే తప్ప అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో జరిగిన పరిణామాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికల్లో వైకాపా పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రజలు,యువత చంద్రబాబు పాలన కోరుకుంటున్నారన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెదేపా,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థులకు రాష్ట్ర ప్రజలు ఓటు వేసి బ్రహ్మారథం పట్టి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా నారా దేవాన్స్ జన్మదిన వేడుకలు



**కర్నూలు న్యూసిటీ, మార్చి 21, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మనవడు, నారా లోకేష్ తనయుడు నారా దేవాన్స్ జన్మదిన వేడుకలు కర్నూలు జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవాన్స్ మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరపుకోవాలని భగవంతుడు వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చి రాబోయే రోజుల్లో ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని, తాతను, తండ్రిని మించిన తనయుడుగా పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు నాగేంద్రకుమార్, పిజి నరసింహులు యాదవ్, రవికుమార్, రాష్ట్ర అనుబంధ కమిటీ నాయకులు తిరుపాల్‌బాబు, నవీన్,బాబురాజ్, యల్లప్ప, డి జేమ్స్, హనుమంతరావు చౌదరి, సత్రం రామకృష్ణుడు, నెహమియా, చంద్రకాంత్,ఎల్‌వి ప్రసాద్, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు మండల కేంద్రంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- సిపిఎం నాయకులు కెపి నారాయణస్వామి,**



**ఆలూరు,మార్చి 21,ప్రభాతవార్త :** ఆలూరు మండల కేంద్రంలో వేసవిని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు కెపి నారాయణస్వామి,షాకీర్,క్రిష్ణలు అన్నారు. గురువారం ఆలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓఆర్‌డి ప్రకాష్‌నాయుడుకు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. ఆలూరు మండల కేంద్రంలో తీవ్రంగా ఎండలు ఉండడం వలన ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెక్‌పోస్టు దగ్గర గెస్ట్‌హౌస్ ప్రాంతంలో ఎల్లార్తి రోడ్డులో,సినిమా టాకీస్ దగ్గర,తహశీల్దార్ కార్యాలయం వద్ద,కొత్త బస్టాండ్ దగ్గర వెంటనే చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## నవరత్నాలతో పేదల కుటుంబాల్లో వెలుగులు

**- వైసీపీ యువ నాయకుడు బుగ్గన అర్జున అమర్నాథ్‌రెడ్డి**



**బేతంచెర్ల, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నవరత్నాల పేరుతో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద కుటుంబాల్లో వెలుగులు నింపాయని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తనయుడు బుగ్గన అర్జున అమర్నాద్‌రెడ్డి అన్నారు. గురువారం నగర పంచాయితీ పరిధిలోని 2, 3వ వార్డులో కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, చైర్మన్ చలం రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డితో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని లబ్దిదారులకు వివరించడం జరిగింది. ఇక మీదట రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మళ్లీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని, అలాగే డోన్ నియోజకవర్గంలో కనివినిఎరుగని రితిలో కొనసాగుతున్న అభివృద్ధి మరింత కొనసాగాలన్నా రాబోయే ఎన్నికల్లో వైసీపీకే పట్టం కట్టాలని ఆయన కోరారు. వారితో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించండి

**- ఆలూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామునాయక్**



**ఆలూరు,మార్చి 21,ప్రభాతవార్త :** త్వరలో జరుగనున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిర్వహించాలని ఆలూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామునాయక్ అన్నారు. గురువారం ఆలూరు తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై సెక్టోరల్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే అట్టివారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిఐ వెంకటేశ్వర్లు,తహశీల్దార్ చంద్రశేఖర్,డిప్యూటీ తహశీల్దార్లు రజనీకాంత్‌రెడ్డి,గూండాల నాయక్,ఆర్‌ఐ బసవనగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వారసుడి.. పట్టాభిషేకం..!?

**(మొదటి పేజీ తరువాయి ) :**

బాగుంటుందని చర్చించుకుంటున్నారు. ఇంతకంటే తరుణం మించినా దొరకదు సాయిప్రసాద్‌రెడ్డి బలం ఉన్నప్పుడే వారసుడికి పట్టాభిషేకం చేస్తే భవిష్యత్తు రాజకీయాలలో మనోజ్‌రెడ్డి ప్రజల్లో నిలిచిపోతారని వైకాపా క్యాడర్ సమాచారం. యువనేత మనోజ్‌రెడ్డి కూడా 2019శాసనసభ ఎన్నికల్లో,2021 మున్సిపల్,సర్పంచ్ ఎన్నికల సమరంలో అత్యంత మెజార్టీ గెలుపు చూపించి తన చరిష్మాతో యువకుల్లో,సీనియర్ నాయకులలో రాబోయే,కాబోయే నాయకుడిగా వైకాపా క్యాడర్‌లో చెరగని ముద్ర వేసుకున్నారని వైకాపా శ్రేణుల్లో బలంగా నాటుకుపోయింది. ప్రతిపక్షాల పొత్తులో కొత్త వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటిస్తే..?వైకాపా అధినేత సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో సాయి తన తనయుడు గురించి తెలిపి(పేర్ని నాని ఎలా తన వారసుడు పేర్ని కిట్టుని తాను బలంగా ఉన్నప్పుడే రాజకీయంగా ఎలా నిలబెట్టారో) అలాగే యువనేత మనోజ్‌రెడ్డి రాజకీయ అరంగ్రేటం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని సంప్రదించి జగన్ సమక్షంలో వారి చేతుల మీదుగా ఆదోని అభ్యర్థిగా ప్రకటించి ఆదోనిలో విజయఢంకా మోగించి నియోజకవర్గానికి చిన్న వయసులోనే పట్టాభిషిక్తుడు అవుతాడని ఆదోని వైకాపా క్యాడర్ బహిరంగంగా చర్చించుకుంటున్నారని తెలుస్తుంది..?ఇదిలా ఉండగా రాజకీయ విశ్లేషకులు సైతం ఎమ్మెల్యే సాయి తనయుడు మనోజ్‌రెడ్డి రాజకీయ అరంగ్రేటంపై ఇదే సరైన సమయం,తరుణం అంటూ గుసగుసలాడుకుంటున్నారు..!

## నాటుసారా రవాణా పై విస్తృత తనిఖీలు

**- 140 లీటర్ల నాటుసారా,మోటర్ సైకిల్ స్వాధీనం**



**కొలిమిగుండ్ల,మార్చి21,ప్రభాతవార్త:** నాటుసారా రవాణా పై సెబ్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. బనగానపల్లె సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని ప్రధాన రహదారుల్లో నాటుసారా రవాణా పై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు చేపడుతున్నట్లు సెబ్ సీఐ వై.జోగేంద్ర పేర్కొన్నారు. గురువారం కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట గ్రామ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా అవుకు మండలం కొండమనాయునిపల్లె గ్రామానికి చెందిన కోలుకొండ సాయినాథ్ మోటర్ సైకిల్ పై 80లీటర్ల నాటుసారా తరలిస్తుండగా నిందితుడిని అదుపులోకి తీసుకుని నాటుసారాతోపాటో మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ జోగేంద్ర వెల్లడించారు.అదే విధంగా బందార్లపల్లె చెక్‌పోస్ట్ సమీపంలో తనిఖీలు చేస్తుండగా బండ పెద్దపుల్లయ్య అనే వ్యక్తి 60లీటర్ల నాటుసారా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్న మన్నారు .నాటుసారా రవాణా,విక్రయాల పై కఠిన చర్యలు చేపడతామని సెబ్ సీఐ జోగేంద్ర,డీటీఎఫ్ సీఐ విజయ్‌కుమార్‌లు హెచ్చరించారు.ఈ తనిఖీల్లో సీఐలతోపాటు సెబ్ ఎస్ఐ పోతులయ్య,మోహన్‌కృష్ణ,ఇతర సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## ఘనంగా పప్పూరి రామాచార్యుల 52వ వర్ధంతి



**కర్నూలు విద్య, మార్చి 21, ప్రభాతవార్త:** కర్నూలు పట్టణంలోని బిర్లా కాంపౌండ్ రాయలసీమ విద్యార్థి సమైక్య కార్యాలయంలో రాయలసీమ ఉద్యమకారుల అధ్వర్యంలో గురువారం పప్పూరి రామాచార్యులు 52వ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్‌విఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సీమ కృష్ణ మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం సృష్టి కర్త, సాధన పత్రిక వ్యవస్థాపకులు కీ.శే.పప్పూరి రామాచార్యులు రాయలసీమకు ఎనలేని కృషి చేశారన్నారు. 1926 ఆగష్టు 14న సాధన పత్రిక స్థాపించారు. 1928 నంద్యాలలో జరిగిన దత్తత మండలాల సభలో ఆర్ట్స్ కళాశాల తెలుగు అధ్యాపకులు చిలుకూరి నారాయణస్వామి ఆ సభలో దత్తత మండలాలు పిలువబడుతున్న ప్రాంతానికి రాయలసీమగా నామకరణం చేశారు. రాయలసీమ పదాన్ని విస్తృతంగా శ్రీసాధన పత్రిక టాగ్లైన్‌గా వాయిస్ అఫ్ ది రాయలసీమగా మార్చుకొని ఆ పేరును రాయలసీమ వ్యాప్తంగా ప్రచారం చేశారు. శ్రీబాగ్ ఒప్పందం ఏర్పడడానికి ప్రధాన కారకులయ్యారు. అనంతరం ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదువుతూ వదరబోతు అనే కరపత్రాలు రాస్తు విద్యార్థులలో చైతన్యపరిచేవారన్నారు. రాయలసీమకు ఎనలేని కృషిచేసిన రామాచార్యుల వర్ధంతి సభలను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఈకార్య క్రమంలో భూషణ్, గణేష్, ఉదయ్, షేక్షా, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## అల్పసంఖ్యాక బడుగు బలహీనవర్గాల వారికి అండగా నిలుస్తాం

**- టిడిపిని వీడి ఎస్‌ఐబి కాలనీవాసులు వైసీపీలో చేరిక**



**నంద్యాల క్రైం, మార్చి 21, ప్రభాతవార్త:**

అల్పసంఖ్యాక ఎస్సీ, ఎస్టీ, బిసి, బడుగు బలహీనవర్గాల వారికి శిల్పా కుటుంబం అండగా నిలుస్తుందని ఎటువంటి అవసరాలు వచ్చినా మీకు ఎల్లవేళల సహకారం అందిస్తామని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్‌బిఐ కాలనీకి చెందిన 50 రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు రాష్ట్రబెస్త సంక్షేమ డైరెక్టరు చంద్రశేఖర్ అధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి సమక్షంలో టిడిపిని వీడి వైసీపీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు కప్పిసాధారంగా ఆహ్వానం పలికారు. ఈనెల 28న నంద్యాల పట్టణంలో వైసీపీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్నిసంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన, నంద్యాల్లో శిల్పా రవిచేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అకర్శితులైన రజక సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీ, శిల్పాకుటుంబంలో చేరడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ విజయానికి కృషిచేయాలని కోరారు. వైసీపీలో చేరిన వారు వెంకటరమణ, యల్లయ్య, వెంకటరాముడు, సుబ్బరాయుడు, రాముడు, నాగరాజు, వెంకటేశ్వర్లు, రంగన్న, శ్రీనివాసులు, చిట్టిబాబు, దిబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం గెలుపుకోసం.. ఉరకలు వేస్తున్న యువ రాజకీయం..

**: మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి గెలుపు కోసం పట్టుఉన్న నాయకుడు**
**: ఆత్మకూరు మండలంలో కొన్ని గ్రామాలను ప్రభాతవితం చేసే సత్తా**
**: మహనంది గంగాదేవి, రాజేంద్రరెడ్డి రాజకీయం ఆదర్శం**
**: చరిత్రగా చెబుకునే కుటుంబాలతో రాజకీయాలు చేస్తున్న తెలుగుతమ్ములు**
**: టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గంలో యువతకు ఉత్సహం**
**: నేడు తెలుగుదేశం పార్టీలో వైసిపి సర్పంచ్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు**







**ఆత్మకూరు మార్చి21,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపు కోసం యువ నాయకులు ఉరకలు వేస్తున్న రాజకీయం నియోజకవర్గంలో భారీ స్థాయిలో మార్పులు చేర్పులు జరిగిన్నట్లు ప్రజలకు కనిపిస్తుంది. మరోవైపు పట్టుకోసం నాయకుడిని ఎంఎల్‌ఏగా గెలిపించుకు నేందుకు గ్రామీణ ప్రాంతాలనే ప్రభావితం చేస్తూ తెలుగుదేవం పార్టీలో గ్రామ సర్పంచ్‌లతో సహా ఉరులు ఉరులు తరలివచ్చే విదంగా పార్టీలో చేరికలు కొనసాగిస్తున్నారు. మరోవైపు ఆత్మకూరు మండలంలోని వెంకటాపురం గ్రామానికి అధికార పార్టీ నేతలకు దీటుగా సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపోందిన చరిత్ర మహనంది గంగాదేవి టిడిపి యువ నాయకులు రాజేంద్రారెడ్డిఅని చెప్పవచ్చు. యువకులకు ఉత్సహం నింపుతూ గ్రామీణ ప్రాంతాలలో వైసిపి పార్టీనీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలు చేర్పేందుకు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయాల పరిణామాల దృష్ట్య ఈ సారి ఎన్నికల్లో శ్రీశైలం గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేస్తామని తెలుగు తమ్ములు ఉత్సహంగా ఉరకలు వేస్తున్నారు. చరిత్రలుగా చెబుకునే రాజకీయం ఉన్న మహనంది గంగాదేవి కుటుంబంలో గ్రామంలో తెలుగుదేశం పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికల్లో ఆదర్శంగా నిలిచారని చెప్పవచ్చు. టిడిపి అభ్యర్థి మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో మహిళ శక్తి కార్యక్రమాలు కొనసాగించి నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో మరో కీలకమైన రాజకీయాలు కొనసాగిస్తున్న రాజేంద్రారెడ్డి కొత్త తరహా రాజకీయంను ప్రారంభించారు. నేడు తెలుగుదేశం పార్టీలో గ్రామ సర్పంచ్‌తో సహా ఎన్నో కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరికలు కొనసాగించేందుకు రంగం సిద్దంచేశారు. తమ నేతను గెలుపించుకునేందుకు పార్టీ కోసం ఎంతదూరమైన కృషి చేస్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో రాజకీయాలు చేస్తున్న నేపథ్యంలో అధికార పార్టీ నేతలకు అంతు చిక్కని రాజకీయంను కొనసాగిస్తూ నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మహనంది గంగాదేవి కుటుంబ సభ్యులు అని చెప్పవచ్చు. ఎన్నికల సమయంలో తమ నేతకు ఊహించని మెజార్జీ అందించే విదంగా తెలుగుదేశం పార్టీలో తమదైన శైలిలో రాజకీయాలను మహనంది రాజేంద్రారెడ్డి కొనసాగిస్తున్నారు.

## ఇండియా కూటమిని గెలిపించండి

**- సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు**

**బేతంచెర్ల, మార్చి 21, ప్రభాతవార్త:** దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకై రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశానికి హాజరయిన రంగనాయుడు మాట్లాడుతూ గతంలో టిడిపి, జనసేన, బిజెపి జతకట్టడం వల్ల ఏర్పడిన ప్రభుత్వంలో ముస్లీంలకు, క్రిస్టియన్లకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మరోమారు దానిని పునరావృతం చేసేందుకే ఆ పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయన్నారు. 14 సంవత్సరాలు సిఎం చేసిన చంద్రబాబు దేశంలో ఎంతో మందికి ఇబ్బందిని కలిగించే సి ఎ ఎ కు అనుకూలమని చెప్పడం సమంజసం కాదన్నారు. ఇలాంటి ఎన్‌డిఏ కూటమికి బుద్ధిచెప్పి రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. ఈసమావేశంలో తిరుమలేష్, దస్తగిరి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## వేసవి సెలవుల్లో పాఠశాలలకు భద్రత కల్పించాలి



**కర్నూలు విద్య, మార్చి 21, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో వేసవి సెలవుల్లో ఆకతాయిళ వికృత శ్రేష్టలు మితిమీరుతున్నాయని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళా ఐక్యవేదిక కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత కోరారు. విద్యాశాఖ కార్యాలయంలో ఏఓ వాసుదేవరాకు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా నగర అధ్యక్షురాలు ఎం సుమలత మాట్లాడుతూ కర్నూలు నగరంతో పాటు జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి సెలవుల్లో మద్యం సేవించడం, మరుగుదొడ్లు పాడుచేయడం, ఫ్యాన్లు, స్విచ్‌బోర్డులను నాశనం చేయడం వంటి సంఘటనలు గత ఏడాది జరిగాయని ఈఏడాది వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాలలకు భద్రత కల్పిస్తు ఆకతాయిళ వికృతచేష్టలకు అడ్డుకట్ట వేసి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.

## ఈనెల 31 ఆదివారం బ్యాంకులు పనిచేయాల్సిందే

**నంద్యాల విద్య, మార్చి 21, ప్రభాతవార్త:** దేశంలోను, రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ఉన్నటువంటి అన్ని బ్యాంకులు ఈనెల 31న ఆదివారం పనిచేయాల్సిందేనని రిజర్వుబ్యాంక్ అఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజరు సునీల్ టి ఎస్ నాయర్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. 2023-24 ఆర్థికసంవత్సరం ముగింపురోజు సందర్భంగా లావాదేవిలు నిర్వహించేందుకు అనుకూలంగా ఈబ్యాంకులు పనిచేయాలి. అన్ని బ్యాంకులు కూడ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యకలాపాలు నిర్వహించాలని అదేశించారు. ఆదివారం బ్యాంకులు పనిచేస్తాయన్న విషయాన్ని ప్రజలందరికి తెలియజేయాల్సిన అవసరం ఉదని ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సిట్టింగ్ ఎంఎల్‌ఏలు చేరికల పట్ల హార్షం

**: రాష్ట్ర ఎస్సీవిభాగం వైస్‌చైర్మన్ గ్రందివేముల బాలన్న**

**: ఉమ్మడి జిల్లాలో కీలకమైన రాజకీయాలపై దృష్టి**

**: రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యం**

**: ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకుందాం**



**ఆత్మకూరు మార్చి21,ప్రభాతవార్త:** వైసిపి పార్టీలో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో కేవలం ఎస్సీ నియోజకవర్గాలను మార్పు చేసి మిగతా సిట్టింగ్ ఎంఎల్‌ఏలను అలాగే కొనసాగించడంతో అసంతృప్తిగా ఉన్న సిట్టింగ్ ఎంఎల్‌ఏలు కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగించడం హర్షించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ గ్రందివేముల బాలన్న కొనియడారు. గురువారం పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ కేంద్ర యువనాయకులు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు,బలహీన వర్గాలకు చెందిన దళితులు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునే విదంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. గతంలో దళితుల పక్షాన నిలచి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని సిట్టింగ్ ఎంఎల్‌ఏలు రావడం పార్టీలో చేరికలు కొనసాగించడం రోజు రోజుకు పార్టీ క్యాడర్ పెరుగుతూ వస్తుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రాకతో మరింత ఉపందుకుందని తెలియజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను 175 స్థానాలలో నిలిపే విదంగా ప్రణాళిక సిద్దం చేయడం జరిగిందని వివరించారు. త్వరలోనే పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను త్వరలోనే విడుదల చేయనున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాదించి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో అట్టడుగున ఉన్న బడుగు, బలహీన వర్గాలను రాజకీయ, ఆర్థికంగా ఎంతో ఉత్సహంను అందించిన పార్టీ కాం గ్రెస్ అన్నారు. పార్టీ అదిష్టానం అదేశిస్తే రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో నైన ఎంఎల్‌ఏ అభ్యర్థిగా నిలిచేందుకు ఎస్సీ విభాగంకు చెందిన నేను సిద్దంగా ఉన్నానని వివరించారు.

# హత్య రాజకీయాలను ప్రోత్సహించే కుటుంబం కాదు మాది

- రౌడీయిజం,గుండాయిజం ఎవరు చేసింది ప్రజలకు తెలుసు
- సర్పంచ్‌గా కావాలన్నది మా మామ మహబూబ్ వలి కల
- 2001లో ఆ కలను మా అత్త నెరవేర్చారు
- చాగలమర్రి సర్పంచ్‌గా ప్రజల ఆశీస్సులతో గెలిచాం
- ప్రజల ఆశీస్సులు ఉన్నంతకాలం దాదాగిరి,గుండాగిరి మాకు అవసరం లేదు



**చాగలమర్రి, మార్చి21, ప్రభాతవార్త:** హత్య రాజకీయాలను ప్రోత్సహించి రాజకీయాలను చేయాలనుకునే కుటుంబం మాది కాదని జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మహబూబ్‌వలి కాలనీలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాగలమర్రి గ్రామ పంచాయతీ వేలంపాటల సందర్భంగా జరిగిన ఇమామ్ ఉసేన్‌ను హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. తప్పుచేస్తే తమ సొంత పార్టీ వారైనా, సొంత వారినైనా ఉపేక్షించేదిలేదని తెలిపారు. ఈ హత్య సంఘటనను తెలుగుదేశం పార్టీ నాయకులు రాజకీయం చేస్తూ లబ్దిపొందాలని చూస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం ఎంతవరకు సబబన్నారు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా అవివేకంగా మాట్లాడుతారాను కోలేదన్నారు. మహబూబ్‌వలి కుటుంబం హత్య రాజకీయాలకు, దౌర్జన్యాలకు, రౌడీయిజానికి తీవ్ర వ్యతిరేకమన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు చేయాలన్నా మంచి సంకల్పంతోనే మా మామ మహబూబ్‌వలి మరణం తరువాత 24 సంవత్సరాల నుండి రాజకీయాల్లో ఉన్నామని తెలిపారు. రౌడీయిజాన్ని, గుండాయిజాన్ని దాదాగిరిని చూపిస్తూ గతంలో సర్పంచ్‌గా ఎన్నికకావడం జరిగిందని విమర్శించారు. మాజీ మంత్రి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మండలాలు ప్రవేశపెట్టిన మొట్టమొదట్లో 1987 మండల పరిషత్ ఎన్నికల్లో మహబూబ్‌వలి విజయం సాధించారని గుర్తు చేశారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయామన్న ఆక్రోశంతో బడుగు, బలహీనవర్గాల ప్రజలను కొట్టిందేవరో ప్రజలందరికి తెలుసునన్నారు. 1992 మండల పరిషత్ ఎన్నికల సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు మహబూబ్ వలి ఆధ్వర్యంలో శాంతియుతంగా నిర్వహిస్తున్న ర్యాలీ పై ఎవరి ఇంటి పై నుండి బాంబులు వేశారో గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. స్థానిక పాతబస్టాండ్‌లో రివాల్వర్‌తో కాలుస్తానని బెదిరించి నాయకుడు ఎవరో ప్రజలందరికి తెలుసునన్నారు. 1996 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను కిడ్నాప్ చేసింది ఎవరో మీకు తెలియదా అన్నారు. ముస్లింల పై మాజీ మంత్రికి అంత ప్రేమ ఉంటే రుద్రవరానికి చెందిన రహిమాన్‌ను పంచాయతీకి పిలిపించి కొట్టి డబ్బులు లాక్కున్న విషయం నియోజకవర్గమంతా కోడై కూస్తుందని వారు ఆరోపించారు. నేడు ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రశాంతంగా ఉందంటే గంగుల కుటుంబం కృషే కారణమన్నారు. తన పై దాడి చేయుటకు మోటర్ సైకిల్‌లో కత్తి పెట్టుకుని తిరిగారని ఆరోపించారు. ఇవన్నీ సీసీ పుటేజ్‌లో రికార్డు అయ్యాయని అమాయకులైన వారికి ప్రలోభాలు పెట్టి కత్తి ఇచ్చి ఎవరు పంపారో తెలుసుకుని పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి వ్యక్తుల వల్ల నాయకులకే భద్రత లేకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను దోచుకోవడం, దాడులు, దౌర్జన్యాలకు, రౌడీయిజానికి దిగడం తెలుగుదేశం నాయకులకే చెల్లుతుందని ఆరోపించారు. అప్పటి ఎన్నికల సమయంలో పేదల గుడిసెలకు నిప్పుపెట్టి భయభ్రాంతులకు గురిచేసిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. మాజీ మండల అధ్యక్షులు మహబూబ్ వలి కుటుంబం ప్రజా సేవకే అంకితమని ఆయన తెలిపారు. ప్రజలకు ఏదైనా మంచిచేసి ఓట్లు సంపాదించుకోవాలి తప్ప కుట్రలు, కుతంత్రాలు చేస్తే ప్రజలు తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు. నలుగురు తాగుడుబోతులను పార్టీలో చేర్చుకుని వందల కుటుంబాలు పార్టీలో చేరాయని రాయించుకుంటున్నరన్నారు. ఎవరు ఏమిటో త్వరలోనే ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. మహబూబ్‌వలి సర్పంచ్‌గా కావాలన్నా కల మా అత్త రూపంలో 2001లో నెరవేర్చామని తెలిపారు. తిరిగి ఇప్పుడు రెండుసార్లు సర్పంచ్‌గా ప్రజల ఆశీస్సులతో గెలిచామని ప్రజల ఆశీస్సులు ఉన్నంతకాలం మాకు రౌడీయిజం, గుండాయిజం మాకు అవసరంలేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, ఎంపిటిసి ఫయాజ్, తోడేళ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, వైసీపీ మండల యువజన సంఘం అధ్యక్షులు, వార్డు సభ్యులు షరీఫ్, బురానుద్దీన్, గణేష్‌రెడ్డి, శ్రీనివాసుల గౌడ్, కిరణ్, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొలనుభారతి ఆలయ హుండీ లెక్కింపు

**కొత్తపల్లి, మార్చి21, ప్రభాతవార్త :** మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కొలనుభారతి అమ్మవారి ఆలయ శాశ్వత హుండీని గురువారం పర్యవేక్షణ అధికారి పాండురంగారెడ్డి, ఆలయ ఈవో మోహన్, ఆలయ మండలి ఛైర్మన్ వెంకటనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. గత ఏడాది సెప్టెంబర్ 21వ తేది నుంచి ఈ ఏడాది మార్చి 21 గురువారం వరకు అమ్మవారి హుండీ లెక్కించగా రూ.3,54,867 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో మోహన్ తెలిపారు. వచ్చిన సొమ్మునంత అమ్మవారి బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, మండల కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్, శివపురం ఎంపీటీసీ శివన్న, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, శ్రీ రాజరాజేశ్వరి స్కూల్ సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై బీజేపీ జనసేన నాయకుల సమావేశం



**బనగానపల్లె, మార్చి21, ప్రభాతవార్త:** ఎన్డీయే కూటమి తరుపున భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక కోసం బీజేపీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ కార్యాలయం నందు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ, జనసేన నాయకులు పాల్గొని ఆదివారం నిర్వహించబోయే నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం పై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగన్న, బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల మండలాల అధ్యక్షులు రామసుబ్బయ్య, చిన్నయ్య యాదవ్, రవితేజారెడ్డిలు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జాహిద్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శివరామిరెడ్డి, అవుకు మండల కన్వీనర్ హరికృష్ణ, జనసేన పార్టీ నాయకులు, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నబాబు(గబ్బర్‌సింగ్), భాస్కర్, అజిత్‌రెడ్డి, షేక్షావలి, ప్రశాంత్, రమేష్, మహేష్, మధు, సుధాకర్‌రెడ్డి, కర్రా సుబ్బారెడ్డి, జయరామిరెడ్డి, తెలుగు శ్రీరాములు, హసన్ మరియు బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీయంల పనితీరుపై సంపూర్ణ అవగాహన పొందండి-కలెక్టరు




**నంద్యాల, మార్చి 21, ప్రభాతవార్తప్రతినిధి :** పోలింగు రోజున ఈవియంల పనితీరుపై ప్రతి అదికారి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టరు కె.శ్రీనివాసులు. జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి చెప్పారు. గురువారము వైయస్అర్ సెంటినరీ హాలు నందు ఈవీయంలపనితీరుపై జిల్లా అసెంబ్లీ స్థాయి మాస్టర్‌ట్రైనరల్లశిక్షణ కార్యక్రములో జిల్లా కలెక్టరుతో పాటుజాయింట్ కల్టెరు డిఅర్ఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలను పారదర్శికంగా నిర్వమించే ందుకు పోలింగు అదికారులు ఈవీయం యంత్రాల పనితీరుపై సంపూర్ణఅవాగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ వివి ఫ్యాట్ల పనితీరుపైసంపూర్ణ పనితీరుపై జిల్లా అసెంబ్లీ స్థాయి మాస్టరుట్రైనర్లను అదేశించారు. ఈవీయం మ్యాన్‌వల్‌ను క్షణంగాచవిది ఏ చిన్న సందేహము వున్నా అడిగి తెలుసుకుని నియోజక వర్గస్థాళయాలో పోలింగు సహాయ పోలింగు అదికారులకు శిక్షణ నివ్వాలని కల్టెరు అదేశించారు. అవీయంలపై పూర్తి స్థాయి దృష్టిసారించి ఒకటికి రెండు సార్లు అడిగి తెలుసుకుని శిక్షణ నిచ్చేందుకు సన్నద్దులు కావాలన్నారు. ఈవీయంల పనితీరుపై అవగాహణ లేక పోవడము వల్లనే50శాతముసమస్యలు వస్తాయన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా శిక్షణ తరగతుల్లో మాస్టరు ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలన్నారు. శిక్షణ తరగతులను అర్థము చేసుకుని ఎన్నికల విదులకు సంబందించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహణను ఏర్పర్చుకోవాలన్నారు. ఇది వరకు ఎన్నికల విదులు నిర్వహించిన వారు సైతము ట్రనింగ్ క్లాసలను తేలికగ తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శికాలు నిబందనులు గురించి స్పష్టంగా తెలుసుకొని జాగ్రత్తగా విదులు నిర్వర్థిస్తే ఎలాంటి తప్పులకు అస్కారము ఉంవదన్నారు. ఏసెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిక్వహించిన అనంతరముతప్పనిసరగిగా ఇన్ఫర్మేషన్ మొత ంత క్లియర్ చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టిల ప్రతినిదుల సమక్షంలో ఈవీయంలను మొదటి రాండమైజేషన్ నద్దిఇలో అసెంబ్లీ నియోజక వర్గాలకు రెండు రాండమైజేషన్ పద్దితిలో పోలింగు కేంద్రాలకు కేటాయిస్తామన్నారు. జేపి మాట్లాడుతలూఏ పోలింగు రోజున ఈవీయంల పనితీరుపైసెక్టోరల్ అదికారులు పోలింగు అదికారులకు సరైన అవగాహణ లేకపోతే సమస్యలు వస్తాయని స్పష్టం చేశారు. ఈవీయంలపనితీరుపై వున్న పోబియోను విడనాడి అవగాహణ పెసొందించుకొని పోలింగు అదికారులకు శజఇక్షణ నివ్వాలన్నారు. ఈవీయంలోని విభాగాలు పనితీరును స్పష్టముగ ఖతెలుసుకోవాలన్నారు. అనంతరము స్పెష్టల డిప్యుటి కల్క్టరు కామేశ్వరరావు ఈవీయంలపనితీరుపై పవర్ పాయింట్ ప్రెంటేషన్ ద్వారా స్పష్టమైన అవగాహణ కల్పించారు.

## నేల సారత్వాన్ని కొనసాగించాలంటే ప్రకృతి వ్యవసాయం ముఖ్యం

### - సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి



**బనగానపల్లె, మార్చి21, ప్రభాతవార్త:** రెండు రోజుల ప్రకృతి వ్యవసాయం పై రైతుశిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్లను రైతులకు అందించడం జరిగింది. ఇందులో భాగంగా గురువారం ఏపీటీఎస్‌ఎఫ్ డీపీఎం నరేంద్రారెడ్డి పాల్గొని ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకతను వివరించి పెట్టుబడి, ఖర్చులు తగ్గించుకుని నాణ్యమైన దిగుబడులు పొందాలని సూచించారు. సీనియర్ సైంటిస్ట్ జి.ధనలక్ష్మి మాట్లాడుతూ నేల యొక్క సారత్వాన్ని కొనసాగించాలంటే ప్రకృతి వ్యవసాయం ముఖ్యమని తద్వారా ఖర్చు తగ్గడంతోపాటు నికర ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు. రైతులందరూ కనీసం ఒక ఎకరంలోనైనా ప్రకృతి వ్యవసాయం పాటించి సమస్యలను అనుభవం ఆధారంగా తెలపాలని ఆమె సూచించారు. శాస్త్రవేత్త డి.బాలరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్దతులను, వివిధ ఉత్పాదకాల తయారీలను తెలియజేస్తూ తక్కువ కూలీలతో ప్రకృతి వ్యవసాయం సాధ్యమని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయంలో సూక్ష్మజీవుల ఆవశ్యకతను వాటి వృద్ధికి చేయాల్సిన పద్దతులను వివరించారు. అనంతరం కల్చర్ల తయారీ పద్దతిని స్వయంగా చేసి చూపించారు. రైతులతో చర్చ నిర్వహించి వివిధ పంటల్లోని సమస్యలకు పరిష్కారాలను తెలియజేశారు. శాస్త్రవేత్త రమణయ్య మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలైన సేంద్రియ ఎరువుల వాడకం, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం అలాగే పంట వ్యర్థాలు కాల్చకుండా పొలంలో కలియదున్ని నేలలో కర్బన శాతాన్ని పెంచుకోవాలని సూచించారు. శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ వివిధ పంటలకు సంబంధించిన సాగు విధానాలను, కొత్త రకాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు కృష్ణమూర్తి, రవిగౌడ్, లక్ష్మిప్రియ మరియు వివిధ గ్రామాల నుండి 40 మంది రైతులు పాల్గొన్నారు.

## బిఎస్ఎఫ్ బలగాలతో కవాతు



**బేతంచెర్ల, మార్చి 21, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల స్వేచ్ఛాగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా బిఎస్ఎఫ్ బలగాలతో స్థానిక సిఐ ప్రియతం రెడ్డి, ఎస్ ఐ శివశంకర్ నాయక్ గురువారం పట్టణంలోని పలు వీధుల గుండా కవాతు నిర్వహించారు. పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కవాతు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ఏవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినా శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన కఠిన చర్యలుంటాయని సిఐ, ఎస్ఐలు హెచ్చరించారు. అలాగే కోడ్ అమలులో ఉన్నప్పుడు కేసులు నమోదు అవుతే వాటిని జీవితాంతం ఎదుర్కొవాలి ్సి ఉంటుందని ప్రతిఒక్కరు గుర్తించాలని వారు హితువు పలికారు. వారితో పాటు సిబ్బంది ఉన్నారు.

## బేతంచెర్లలో ధర్మరం సుబ్బారెడ్డి పర్యటన



**బేతంచెర్ల, మార్చి21, ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దాదాపు మూడు సంవత్సరాలపాటు బాధ్యతలు నిర్వహించిన ధర్మరం సుబ్బారెడ్డిని పక్కనపెట్టి ఇటీవల కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేరును డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టీడీపీ అధిష్ఠానం ప్రకటించడంతో బాబు పై నమ్మకం ఉంది తనకే టిక్కెటంటూ ధర్మరం సుబ్బారెడ్డి బయటకు చెబుతూనే ఎంపిక చేసిన ప్రాంతాల్లో పార్టీ కండువా పక్కనపెట్టి అనుచర వర్గంతో బాధితులను పరామర్శించడం దేనికి సంకేతమోనని చర్చలు ఊపందుకున్నాయి. ఇందులో భాగంగా బేతంచెర్ల అనుచర వర్గంతో పట్టణంలోని కోటపేటలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చిన్న వ్యాపారుల సంఘం అధ్యక్షులు, సీఐటీయు శాఖ కార్యదర్శి పి.నాగరాజు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అలాగే హనుమాన్‌నగర్‌లోని తల్లిదండ్రులను పోగొట్టుకున్న ఇద్దరు చిన్నారులను పోషిస్తున్న అవ్వతాతలైన కృష్ణ, లక్ష్మీదేవిలను పరామర్శించడం జరిగింది. చాలా కాలంగా స్తబ్ధతగా ఉన్న సుబ్బారెడ్డి అనుచర వర్గం ద్విచక్రవాహనాలతో సుబ్బారెడ్డి వెంట వెళ్లి ఆయా ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది. ఇందులో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, బీసీసెల్ అధ్యక్షుడు లోకేష్ గౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు సుబ్బారెడ్డి వెంట ఉన్నారు. సుబ్బారెడ్డి పార్టీ అధినేత చంద్రబాబు పై తనకు నమ్మకముందని బీఫామ్ ఇచ్చే నాటికి తనకే పార్టీ బీఫామ్ అందుతుందని చెబుతూనే పార్టీ కండువా లేకుండా నియోజకవర్గంలో పర్యటనలు చేస్తూ టీడీపీలో తన వెంట నడిచే అనుచర వర్గాలతో సమావేశాలు నిర్వహించడం, బాధితులను పరామర్శించడం పై పలు చర్చలు ఊపందుకున్నాయి. ఇటీవల కాంగ్రెస్ పెద్దలతో టిక్కెట్ కోసం చర్చలు జరిపారని కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశం ఉందన్న చర్చలు నియోజకవర్గ వ్యాప్తంగా ఊపందుకోవడంతోపాటు పలు పత్రికల్లోను కథనాలు వస్తున్నాయి. ఈ కదలికలు చూసిన పలువురు రాజకీయ విశ్లేషకులు సుబ్బారెడ్డి పార్టీ అధినేత పై నమ్మకం ఉందంటూనే కండువాను పక్కన పెట్టి పర్యటనలు చేయడం పట్ల మతలబు ఏమిటోన్నది ప్రశ్నార్థకంగా మారింది. పలువురు సుబ్బారెడ్డి బరిలో నిలిస్తే ఏ పార్టీలకు గండి పడుతుందో ఎవరు విజయం పైన ప్రభావం చూపుతుందోనన్నది చర్చనీయాంశంగా మారింది. దీనికి తోడు ఈయన పర్యటనల వెనుక మరేవరిదైనా రాజకీయ ఎత్తుగడ ఉందా లేక తనకున్న అవకాశాన్ని చివరి దశలో లాగేసుకున్నారన్న కసితో ముందుకు వెలుతున్నారా అన్నది రాబోయే రోజుల్లో తెలుస్తుంది.

## పైపై రంగులు తప్ప నిజమైన అభివృద్ధి లేదు

### -టిడిపి అభ్యర్థి టీజీ భరత్




**కర్నూలు న్యూసిటీ, మార్చి 21, ప్రభాతవార్త:** కర్నూలు నియోజకవర్గంలో పైపైన రంగులు తప్ప నిజమైన అభివృద్ధి లేదని కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని 8వ వార్డు పెద్దపడఖానాలో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి పెద్దలు, మహిళలు, యువకులను కలిసివచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటువేయాలని అభ్యర్థించారు. ఈనాయకుల పాలనలో మాటలు కోటలు దాటడం తప్ప జరిగిందేమి లేదన్నారు. ఒకవైపు వార్డులోని ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే మరోవైపు నగరాన్ని స్మార్ట్‌సిటిచేశామని నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కోట్లాది రూపాయలు ఖర్చుచేశామని చెబుతున ్నప్పటికి వీధుల్లో సమస్యలు మాత్రం తీరలేదన్నారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసేనాయకుడుంటేనే ప్రజలకు సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. టీజీ కుటుంబం అధికారంలో లేకపోయినా ప్రజాసేవలో ఉందన్నారు. తమకు అధికారం ఇస్తే కర్నూలును ఎంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. కర్నూలు కోసం తాను తీసుకువచ్చిన మేనిఫెస్టో వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ అరు గ్యారెంటీలు ఐదేళ్లలో అమలుచేయకపోతే ఆ తరువాత వచ్చే ఎన్నికల్లో పోటీయే చేయనని టీజీ భరత్ స్పష్టం చేశారు. ప్రజలందరు తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, ఆశోక్, కస్తూరి వెంకటేశ్వర్లు, నాగార్జున, శేషఫణి, శేషన్న, హరి, హరిక్రిష్ణాజిరావు, శ్రీకాంత్, జుబేర్ అహ్మద్, అభిలాష్, శ్రీధర్, శ్రీకాంత్, ఎజాజ్‌బాషా, సలాం, మల్లిఖార్జున, శేషన్న, మంజు, లక్ష్మీనారాయణ, మధు, రవీంద్రనాథ్, గఫార్, రేణుక, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు న్యాయం జరగాలంటే చంద్రబాబును గెలిపించండి

**మాధవరం(మంత్రాలయం), మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిసిలకు న్యాయం జరగాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించాలని టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు మంత్రాలయం రాఘవేంద్రస్వామి, మంచాలమ్మలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ టిడిపి అధికారం చేపడితే ప్రజలకు అమలుచేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రత్యేకంగా బిసిలకు రక్షణ చట్టం చేపడతామన్నారు. ఆరు గ్యారెంటీలను ప్రజలకు తెలియజేశారు. కావున రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును ఎంఎల్ఏగా నన్ను అనగా రాఘవేంద్రరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి, ఎంపిటిసి కురువ ఈరన్న, ఉసేన్‌ఆలం, భీమరెడ్డి, కౌలుట్లయ్య, శివ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన కోర్సులైన ఈకామర్స్ ఈ బ్యాంకింగ్ రంగంలో అభివృద్ధి సాధించాలి



**నంద్యాల విద్య, మార్చి 21, ప్రభాతవార్త:** విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులకనుగుణంగా విద్యార్థులు బ్యాంకింగ్, వాణిజ్య, ఈకామర్స్ రంగాలలో అభివృద్ధి సాధించాలంటే నూతన కోర్సులు చదవడం ద్వారా వారిలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని శ్రీరామకృష్ణ విద్యాసంస్థల ఛైర్మన్ డా.జి రామకృష్ణారెడ్డి, నంద్యాల రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ వెంకటాద్రి దొరస్వామిలు పేర్కొన్నారు. గురువారం శ్రీరామకృష్ణ డిగ్రీ అటానామస్ కళాశాలలో వాణిజ్యరంగంలో వస్తున్న మార్పులు, జిఎస్టీ వంటి విధానాలపై సెమినార్‌లు నిర్వహించారు. వారు మాట్లాడుతూ వృత్తిలో వృద్ధి సాధించడం ఎలా అనే అంశంపై ప్రసంగించారు. మనిషికి ఉన్న మెదడును పదును పెట్టడం ద్వారా అద్భుత ఫలితాలు సాధించగలుగుతారన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదువు కొనసాగించాలని సూచించారు. ప్రస్తుతం అధునిక యుగంలో వాణిజ్యశాస్త్రం విభాగం ద్వారా బ్యాంకింగ్ రంగం, చార్టెడ్ అకౌంట్ రంగంలో విద్యార్థులు ప్రావిన్యత సాధించవచ్చని సూచించారు. కళాశాలలో అందిస్తున్న నూతన టెక్నాలజీ ద్వారా విజయాలు సాధించాలని సూచించారు. కన్వీనరు డా.జి పుల్లయ్య, ప్రిన్సిపాల్ సుబ్బయ్య, కె మహేశ్వరగుప్తా, రత్నారెడ్డి, ప్రసాద్, మరియు వాణిజ్యశాస్త్ర విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు. వాణిజ్యశాస్త్రానికి సంబంధించిన ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలోని 8 కళాశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వాణిజ్యశాస్త్రానికి సంబంధించిన పోటీల్లో పాలొన్న విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. అతిథిగా వచ్చిన రైల్వే సూపరింటెండెంట్ దొరస్వామిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రజలు మంచి మనస్సుతో ఆశీర్వదించండి - మాజీ మంత్రి



**చాగలమర్రి, మార్చి21, ప్రభాతవార్త:** ప్రజలు మంచి మనస్సుతో తమను ఆశీర్వదించాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. గురువారం స్థానిక ముత్యాలపాడు బస్టాండ్ 211వ బూత్ పరిధిలో చంద్రబాబు ప్రవేశపెట్టి సూపర్‌సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆమెకు నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాలుకాలో రోజు రోజుకు ప్రజాబలం పెరుగుతుందని వైసీపీ అరాచకాలే తమకు అనుకూలంగా మారాయన్నారు. సొంత కార్యకర్తలనే నిలబెట్టుకోలేనివారు ప్రజలకు ఏమి మేలు చేస్తారని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల్లోకి వెళ్లి ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారని తెలుగుదేశం పార్టీని విమర్శించే అర్హత మీకు లేదన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో బడుగు, బలహీన వర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలు, ఉపాధి కల్పించారని యువతకు ఉద్యోగాలు అందించారన్నారు. కేవలం డబ్బులు చల్లడం వల్ల ఓట్లు వస్తాయని ఆశపడ్డారని ప్రజలకు కావాల్సింది సంక్షేమం, అభివృద్ధి, ఉద్యోగావకాశాలు కావాలన్నారు. తాలుకాలో తెలుగుదేశం పార్టీ జెండాను ప్రజల ఆశీస్సులతో ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని అప్పుడు అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. బాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు పరుస్తామని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా, కొలిమి ఉసేన్‌వలి, కొలిమి షరీఫ్, సల్ల నాగరాజు, జెట్టి నాగరాజు, అనిఫ్, సంజీవరెడ్డి, అజీమ్, గుత్తి నరసింహులు, నూర్‌బాషా, ఆకుల ఇర్షాద్, బ్రహ్మానందరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డౌన్ సిండ్రోమ్ పిల్లలను గుర్తించి బాలల శిశుసంరక్షణ కేంద్రానికి పంపించండి

**నంద్యాల, హస్పటల్, మార్చి 21, ప్రభాతవార్త :** జిల్లాలో ఉన్న అన్ని గ్రామాల్లో డౌన్ సిండ్రోమ్ లక్షణాలున్న పిల ్లలను గుర్తించి బాలల శిశుసంరక్షణ కేంద్రానికి తరలించాలని డియంహెచ్ఓ వెంకటరమణ సూచించారు. గురువారము స్థానిక డియంహెచ్ఓ కార్యాలయంలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవ కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భముగా జిల్లాలోని అన్ని వైద్యఆరోగ్యకేంద్రాలకు సంబందించిన డాక్టర్లతో సమీక్ష నిర్వహించారుఈసందర్భముగా అయన మాట్లాడుతూ ఈ వ్యాది కలిగిన పిల్లలకు ఎదుగదల తక్కువగ ఖఉండి కాఇల్లు చేతుకలుమరియు కాల్ల వేళ్ల పొట్టిగా ఉంటాయని ముక్కు నుండి మరియుకల్లనుండి నీరు కారుతుందని ఇలాంటి లక్షణాలు కలిగిన వారిని గుర్తించిఒ వారికి బాలల శిశుసంరక్షణ కేంద్రాలకు తరలించడానికి తల్లి దండ్రులకు అవగాహన కల్గించాలని చెప్పారు.